క్లుప్తంగా

పొదుపు గ్రూపులు అభివృద్ధి చెందాలి

చీరాల టౌన్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అందిస్తున్న రుణాలను పొదుపు మహిళలు సక్రమంగా వినియోగించుకునేలా వీఏవోలు చర్యలు తీసుకోవాలని ఏపీఎం పి.మధుసూధన్ సూచించారు. బుధవారం మండలంలోని బుర్లవారిపాలెంలోని స్త్రీశక్తి భవనంలో ఐకేపీ మండల సమాఖ్య ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని, వివిధ వ్యాపారాలు, సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న సభ్యుల జీవనోపాధి పెంచేలా పొదుపు సంఘాల ఏపీఎంలు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ సంఘాలు ప్రతినెలా సమావేశాలను నిర్వహించుకొని సంఘం అభివృద్ధికి లీడర్లు కృషి చేయాలన్నారు. మండల సమాఖ్య ప్రతినిధులు, సీసీ, సీవీలు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా వితరణ

జె.పంగులూరు: మండల పరిధిలోని కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బుధవారం దాతలు బీరువా బహూకరించారు. పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న పంచుమర్తి భవ్యశ్రీ తండ్రి పంచుమర్తి రాజాబాబు రూ. 10 వేలు విలువ గల బీరువారు బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. అనిత.. దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

వేటపాలెం: స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాల్లో 2025–26 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి (ఇంగ్లిషు మీడియం)లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సి. నారాయణ స్వామి బుధవారం తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చుని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనారిటీ విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి వివరాలకు 7893306450, 961888036 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఘనంగా లక్ష తమలపాకుల పూజ

అద్దంకి రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామికి బుధవారం మాఘ పూర్ణిమ సందర్భంగా లక్షతమలపాకులతో పూజ నిర్వహించారు. దగోపూజ, బిందె తీర్థం అనంతరం స్వామివారికి అభిషేకం అలంకరణ చేపట్టారు. 11 ఆవృత్తాలుగా ఆకుపూజ నిర్వహించారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

చీరాల టౌన్: సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండాలంటే ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈపురుపాలెం పీహెచ్‌సీ వైద్యులు శ్రీదేవి సూచించారు. బుధవారం ఈపురుపాలెం పీహెచ్‌సీలో ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లుకు అవగాహన సదస్సు నిర్వహించారు. జ్వరాల సర్వేను సోమవారం నాటికి పూర్తి చేయాలన్నారు. కాల్షియం ఎక్కువగా ఉండే రాగిజావ, ఖర్జూరం, పాలు, కోడి గుడ్లు తీసుకుంటే కీళ్లనొప్పులు, నీరసం ఉండదన్నారు.

భూముల రీ సర్వేకు హాజరు కావాలి

ఆదిపూడి (కారంచేడు): భూ రికార్డులను సరిచేసేలా భూములు రీ సర్వే చేస్తున్నామని, సంబంధిత రైతులు తప్పకుండా హాజరు కావాలని తహసీల్దార్ జి. నాగరాజు అన్నారు. బుధవారం ఆదిపూడిలో నిర్వహిస్తున్న రీసర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. రీ సర్వే సమయంలో డ్రోన్ ద్వారా చేసే మ్యాపింగ్‌కు సంబంధిత భూ యజమానులు, రైతులు తమ హద్దులు చూపించేలా ఉన్న డాక్యుమెంట్స్ చూపించాలన్నారు. ఆర్ఐ ఎం. జగదీష్, మండల సర్వేయర్ సత్యన్నారాయణ, వీఆర్‌ఓలు, వీఆర్ఏలు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

గుండెపోటుకు ఉచిత ఇంజక్షన్

అద్దంకి రూరల్: గుండెపోటు వచ్చిన వారికి అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రంలో రూ. 40 వేలు విలువ గల ఇంజక్షన్ ఉచితంగా అందించనున్నట్లు వైద్యాధికారి డి. శరత్‌కుమార్ తెలిపారు. బుధవారం గుండెపోటు పై రోగులకు అవగాహన కల్పించారు. డాక్టర్లు ఎ. అనిత జ్యోతి, డి. ప్రదీప్తి, జి. మెర్సి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

చీరాల రూరల్: న్యాయవాదులు సివిల్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ న్యాయవాది ఎంవీ చలపతిరావు సూచించారు. బుధవారం స్థానిక బార్ అసోసియేషన్ హాలులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొరవ రమేష్‌బాబు అధ్యక్షతన సివిల్ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బోయిన శ్రీనివాసులు, కొటిక ఉదయ భాస్కరరావు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించి ఉత్తీర్ణత సాధించాలి

చీరాల అర్బన్: పరీక్షలనే భయాన్ని, ఒత్తిడిని విడనాడి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని డిప్యూటీ డైరెక్టర్ రవిసాగర్, ఏపీఎంఓ శరత్‌బాబు అన్నారు. బుధవారం చీరాల రూరల్‌లోని ఏపీ మోడల్ స్కూల్‌ను పరిశీలించారు. విద్యార్థులు కష్టపడి లక్ష్యాలను చేరుకోవాలని.. అలాగే ఇష్టంగా చదివితే ఫలితాలు మెరుగ్గా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జె.సరళ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా?



పగులగొట్టి వదిలేసిన తారు రోడ్డు



పైకి లేచిన కంకర రాళ్లు

- మరమ్మతులకు నోచుకోని వేటపాలెం- ఇంకొల్లు రహదారి
- రోడ్డు పగులగొట్టి వదిలిన వైనం

వేటపాలెం: ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. చీరాల నియోజవర్గంలోని వేటపాలెం నుంచి ఇంకొల్లు వెళ్లే తారు రోడ్డు అధ్వానంగా మారింది. దీనికి తోడు రెండు మూడు నెలల క్రితం కురిసిన వర్షాలకు మరీ దారుణంగా మారింది. అర్ అండ్‌బీ అధికారులకు ప్రయాణికులు, వాహన చోదకులు మొరపెట్టుకోవడంతో సంబంధిత శాఖల అధికారులు టెంటడర్లు పిలిచి మరమ్మతుల కోసం కాంట్రాక్టర్‌కు అప్పగింగారు. అయితే కాంట్రాక్టర్ కేవలం రెండు కిలోమీటర్ల మేరు రోడ్డులో గుంటలు పూడ్చి వేశాడు. మిగిలిన తారు రోడ్డును జేసీబీతో తవ్వ వదిలేశాడు. దీంతో రోడ్డుపై కంకర రాళ్లు పైకి లేచాయి. ఈ రోడ్డు మార్గం ద్వారా సంతరావూరు, తిమ్మసముద్రం, గొనసపూడి, ఇంకొల్లు గ్రామాలకు తరచూ వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోడ్డు తవ్వి మరమ్మతులు చేయకపోవడంతో ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు వంటి చిన్నవాహన దారులు ఇబ్బందులు గురవుతున్నారు. రోడ్డుపై నడిచే పాదచారులు అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. కంకర రోడ్డుపై వాహనాలు రాకపోకలతో ఏర్పడిన దుమ్మధూళి పక్కన నడిచి వెళ్లే పాదచారులు, వాహనం వెనుక నుంచి వచ్చే వాహనాల్లోని వారిపై పడుతూ తిప్పలు తెస్తున్నాయి.

రైతుల అవస్థలు ఇలా..

ఈ రోడ్డుకి ఇరువైపులా మాగాణి భూముల్లో సాగు చేసిన వరి పంటలు కోతలు కోయడంతో రైతులు పండించుకొన్న ధాన్యం బస్తాలు, వరి గడ్డిని తమ ఇళ్లకు టైరు బండ్ల ద్వారా తరలించు కోవడానికి కష్టంగా మారిందని వాపోతున్నారు. టైరు బండ్ల ప్రయాణంతో వాటికి వినియోగించే ఎద్దులు కంకర రోడ్డుపై నడవడం కష్టంగా మారిందని టైరు బండ్ల యజమానులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పగులగొట్టిన రోడ్డును తిరిగి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

> **రోడ్డును పగులగొట్టి వదిలేశారు**
> వేటపాలెం నుంచి సంతరావూరు వెళ్లే ప్రధాన రహదారి తారు రోడ్డు గోతుల మయంగా మారడంతో దాన్ని పగులగొట్టి వదిలేశారు. దీంతో రోడ్డున రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. అధికారులు త్వరగా రోడ్డు బాగుచేయాలని కోరుతున్నారు.
> – కె. ప్రసాద్, వేటపాలెం



వాడరేవు తీరంలో సాగర హారతి నిర్వహిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో సాగర హారతి

చీరాల టౌన్: మండలంలోని వాడరేవు సముద్ర తీరంలో హిందూ చైతన్యవేదిక ఆధ్వర్యంలో సాగర హారతి కార్యక్రమాన్ని బుధవారం రాత్రి భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా సామూహిక సాగర హారతి కార్యక్రమాన్ని పండితుల మంత్రోచ్ఛరణల మధ్య తీరం ఒడ్డున శివునికి ప్రత్యేక పూజల అనంతరం శాస్త్రోక్తంగా సాగర హారతిని నిర్వహించారు. ప్రతినిధులు డాక్టర్ తాడివలస దేవరాజ్, బండారు జ్వాలా మాట్లాడుతూ వాడరేవు తీరం ఒడ్డున ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నిర్వహించే సామూహిక సాగర హారతిలో భాగంగా స్ఫటిక శివలింగానికి ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, భజనలు మంత్రపుష్పం, సాగర హారతి నిర్వహించారు. సాగర హారతికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అర్చకులు, మహిళా భజన బృందం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



తీరం ఒడ్డున శివునికి ప్రత్యేక పూజలు

విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

పర్చూరు(చినగంజాం): పొలం ఉన్న ప్రతి రైతు ఫార్మర్ ఐడీ (విశిష్ట గుర్తింపు సంఖ్య) తప్పనిసరిగా తీసుకోవాలని పర్చూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎస్. మోహనరావు అన్నారు. పర్చూరు మండలంలోని పర్చూరు, ఉప్పుటూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి ఎస్. రామ్మోహనరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఏడీఏ మోహనరావు మాట్లాడుతూ పొలం ఉన్న ప్రతి రైతు ఫార్మర్ ఐడీ (విశిష్ట గుర్తింపు సంఖ్య) తీసుకోవాలని తెలిపారు. శనగ పచ్చ పురుగు నివారణకు ఫ్లూబేండమైడ్ మందును పిచికారీ చేయాలని తెలిపారు. ఆదర్శ గ్రామ రైతులు, వీఏఏలు సౌమ్య, అరుణ, ఫిలీష్ ఆశ పాల్గొన్నారు.

వేటపాలెం: వ్యవసాయ భూమిఉన్న ప్రతి రైతు రైతు సేవా కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి ఐ. కాశీ విశ్వనాథ్ తెలిపారు. మండల పరిధిలోని పుల్లరిపాలెం గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం వారిచే రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు.

మార్టూరు: సొంత వ్యవసాయ భూములు కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యతో కూడిన కార్డు పొందాలని మార్టూరు వ్యవసాయ శాఖ ఏడీఏ కేవీ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని బబ్బే పల్లి,రాజు గారి పాలెం రైతులతో మాట్లాడారు. పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్ కాపీ లేదా వన్ బి ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు ఆధార్ నంబర్‌కు లింకు చేసుకున్న ఫోన్‌తో సంప్రదించాలని తెలిపారు. ఏవో అంజిరెడ్డి స్థానిక రైతులు పాల్గొన్నారు.

చీరాల రూరల్: రైతు సేవా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులను ద్వారా అగ్రిస్టాక్ పోర్టల్‌లో పేర్లు నమోదుచేసుకున్న రైతులకు వ్యవసాయ సేవలు సులభతరం అవుతాయని ఏఓ సుమతి అన్నారు. బుధవారం రామకృష్ణాపురం, గాంధీనగర్‌లో ప్రత్యేక గుర్తింపు కార్డుల గురించి వివరించారు. పేర్లు నమోదు చేసుకుంటే పీఎం కిసాన్, క్రాప్ ఇన్సూరెన్స్, పంట నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ వంటి సేవలను పొందుకుంటారని తెలిపారు.



వేటపాలెం: రైతులకు అవగాహన కల్పిస్తున్న వీరయ్య చౌదరి



బబ్బేపల్లి రైతు సేవా కేంద్రంలో శ్రీనివాసరావు



పర్చూరు: మాట్లాడుతున్న ఏడీఏ మోహనరావు



చీరాల: మాట్లాడుతున్న వ్యవసాయాధికారి సుమతి

హెచ్ఐవీ నిర్మూలనకు కృషి చేయండి



సమావేశంలో పాల్గొన్న షాడోస్ నిర్వాహకులు, కార్యకర్తలు

చీరాల రూరల్: హెచ్ఐవీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ స్థాయిలో కార్యకర్తలు సక్రమంగా పనిచేసినట్లయితే హెచ్ఐవీ తప్పకుండా నిర్మూలించవచ్చునని షాడోస్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ డేవిడ్‌సన్ సాల్మన్ అన్నారు. సాల్మన్ సెంటర్లోని షాడోస్ సాల్మన్ హాస్పిటల్ ఆవరణలో మూడు రోజులుగా జరుగుతున్న ప్రీవెన్షన్ ఆఫ్ ఎయిడ్స్ అండ్ ట్రాఫికింగ్ కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయి. డాక్టర్ డేవిడ్‌సన్ సాల్మన్ మాట్లాడారు. హెచ్ఐవీ ఎయిడ్స్ నిర్మూలనకు తమ సంస్థ కొన్నేళ్లుగా స్వచ్ఛందంగా పనిచేస్తుందని చెప్పారు. హెచ్ఐవీకి గురైనవారు వైద్యుల సలహాల మేరకు మందులు వాడుకుంటూ బలమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌కు చెందిన రీసోర్స్ పర్సన్ డాక్టర్ జీవా, షాడోస్ నిర్వాహకులు రాజా సాల్మన్ మాట్లాడుతూ యుతవ డ్రగ్స్‌కు అలవాటు పడటం ద్వారా ఆ మత్తులో వారు ఏమి చేస్తున్నారో తెలియక హెచ్ఐవీ బారిన పడడం, మానవ అక్రమ రవాణాకు పాల్పడటం వంటి నేరాలు జరుగుతున్నాయని చెప్పారు.

పాఠశాలకు వంట సామగ్రి అందజేత



వంటపాత్రలు అందజేస్తున్న పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి

అద్దంకి రూరల్: రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మనమరాలు మహిమాన్విత పుట్టిన రోజు సందర్భంగా తిమ్మాయపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వంటసామాగ్రి, గ్యాస్‌స్టౌవ్‌లను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు పి. పురుషోత్తం, వీఎస్ఎస్ తార, ఎం. కోటేశ్వరరావు, పొడపాటి కృష్ణారావు, ఎస్ఎంసీ బాధ్యులు పరిటాల నాగరాజు, సీఆర్‌పీ రమేష్ పాల్గొన్నారు.

చీడపీడలు నివారించుకోండి

బల్లికురవ: రబీలో సాగు చేసిన వరి మొక్కజొన్న పైర్లకు చీడపీడలు ఆశించాయని నివారించుకోవాలని వ్యవసాయాధికారి ఎస్‌పీపీ కుమారి తెలిపారు. బుధవారం కొప్పరపాడు, ఎస్ఎల్ గుడిపాడు గ్రామాల్లో వరిలో ఉల్లికోడు, మొక్కజొన్నలో కత్తెరపురుగు ఆశించగా నివారణకు సూచనలు ఇచ్చారు.



కొప్పరపాడులో సూచనలిస్తున్న ఏఓ

జ్యోతయ్య సంస్మరణ సభ నేడు

అద్దంకి రూరల్: సామాజిక సేవకుడు పంతంగి జ్యోతయ్య సంస్మరణ సభ గురువారం స్థానిక అద్దంకి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జ్యోతయ్య స్వగృహంలో నిర్వహించనున్నారు. ఈమేరకు అద్దంకి సంగీత సాహిత్య కళాసేవ రంగ సభ్యులు, ఎస్‌బీఐ ఉద్యోగులు బుధవారం ఒక ప్రకటలో తెలిపారు.

16న కరాటే పోటీలు

అద్దంకి రూరల్: ఆర్‌బీ డ్రాగన్స్ షాటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యలో అద్దంకిలోని వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈనెల 16న నేషనల్ లెవల్ ఒపెన్‌కరాటే కుంగ్‌ఫూ, తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించనున్నారు. ఈమేరకు టోర్నమెంటు ఆర్గనైజర్ పి. రంబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా సినీ నటుడు సుమన్ హాజరవుతారని తెలిపారు.

కన్నుల పండువగా కల్యాణ మహోత్సవం



ప్రత్యేక అలంకరణలో రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి మూలవిరాట్

వేటపాలెం: పాతూరులో వేంచేసియున్న రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి దేవస్థానం ప్రాంగణంలో స్వామి వారికి కళ్యాణ మహోత్సవం బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. పొగడదండ రవికుమార్, పి. హరిణి దంపతులు పీటలపై కూర్చొని స్వామివారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.



స్వామి వారి కల్యాణ మహోత్సవ దృశ్యం

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేస్తున్న రవాణాశాఖ అధికారులు

చీరాల: రోడ్డు భద్రతా నియమాలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవీఐ బి.రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖాధికారి టీకే పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని పలు పాఠశాలు, కళాశాలల వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి అపరాధ రుసుం విధించారు. అలానే వాహనాలు అధిక స్పీడ్‌తో పాటు రాష్ డ్రైవింగ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కళాశాలలు, పాఠశాలల వద్ద విద్యార్థులు ఎక్కువగా రోడ్డు క్రాస్ చేయడానికి అవకాశం ఉంటుందని, అటువంటి ప్రదేశాల్లో ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహనాలు నెమ్మదిగా నడపాలన్నారు. స్కూల్ జోన్ బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంవీఐ పి.అంకమ్మరావు, బి.కిశోర్‌బాబు, కె.రవినాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి వనరుల గణనపై శిక్షణ

పర్చూరు(చినగంజాం): చిన్న తరహా నీటి వనరులు, జలాశయాల గణనపై రెవెన్యూ అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్చూరు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన శిక్షణలో పర్చూరు, యద్దనపూడి మండలాల రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారి పీవీఎస్ కమలాకర్, పర్చూరు తహసీల్దార్ పి. బ్రహ్మయ్య, డిప్యూటీ తహసీల్దార్ పి. సుధారాణి పాల్గొన్నారు.